నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 28: మైలార్‌దేవ్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు వినాయక్‌నగర్, దుర్గానగర్, దుర్గా వెంచర్, దుర్గ కన్వెన్షన్, గణేశ్‌నగర్, శాంతినగర్, స్వప్న థియేటర్, పయోనీర్ స్కూల్, బండ్లగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు వినాయక్‌నగర్, ఆయూషా కాలనీ, అహ్మద్‌నగర్, కింగ్స్ అవెన్యూ, మిర్జా గార్డెన్, యూసుఫ్ గుల్షన్‌కాలనీ, రాగల్ గార్డెన్ ఫీడర్ పరిధిలో 12 గంటల నుంచి 12.30 వరకు సుబాన్‌కాలనీ పేస్-1, మిలాన్‌కాలనీ, రిగల్ గార్డెన్ ఇండస్ట్రీయల్ ఏరియా, పీరంచెరువు, అయూషా కాలనీ ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా కోత విధిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎర్రకుంట ఆక్రమణకు యత్నం

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- పొంతలేని సమాధానాలు ఇస్తున్న వైనం
- స్పందించని బీజేఎంసీ కమిషనర్

ఎర్రకుంటలో జరుగుతున్న పుడికతీత పనులు (ఫైల్)

బండ్లగూడ, జూన్ 28: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్రకుంట స్థలాన్ని కొందరు కబ్జా చేస్తుండటంతో స్థలం కుచించుకు పోతోంది. మొదట 6 ఎకరాల 21 గుంటల స్థలం ఉండేది. క్రమ క్రమంగా అది ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల మరికొంత మంది ఆక్రమణదారులు ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం. హైదర్షాకోట్ గ్రామంలోని ఎర్రకుంటలో ఇటీవల అధికారులు పుడికతీత పనులు చేపట్టారు. దీంతో కుంట నిండి భూగర్భ జలాలు పెంచేందుకు దోహద పడుతుందని అందరూ ఆశించారు. కానీ ఇదే అదునుగా భావించిన కొంత మంది కబ్జాదారులు ఎర్రకుంట స్థలంపై కన్నేసి కబ్జా చేసేందుకు షెడ్లు వేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈ స్థలం కబ్జా కాకుండా చూడాల్సిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులు, పాలకవర్గం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పుడికతీత పనులు తూతూ మంత్రంలా చేపడుతున్నట్లు సైతం స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని కాపాడవలసిన బాధ్యతను విస్మరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఇంజినీరింగి, ఇరిగేషన్, కార్పొరేషన్ కమిషనర్లను వివరణ కోరగా ఎవరికి వారు తమ పరిధి కాదనే సమాధానాలు చెప్పడం గమనార్హం.

సమస్యపై స్పందించని కమిషనర్

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్రకుంట స్థలాన్ని ఆక్రమణదారులు కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్న విషయమై కమిషనర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించ లేదు.

అభివృద్ధి పనులే మా బాధ్యత: డీఈఈ

అభివృద్ధి చేయడమే మా బాధ్యత అని, ఎర్రకుంట అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయని డీఈఈ యాదయ్య తెలిపారు. ఇతర విషయాలపై తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా 'ఎర్రకుంట స్థలంలో ఇటీవల సర్వే నిర్వహించి ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని గుర్తించాం. ఎవరైనా ఎఫ్‌టీఎల్ పరిధి దాటి నిర్మాణాలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం'. అని నీటి పరుదల శాఖ డీఈ రమ పేర్కొన్నారు.

లక్ష్య సాధనకు విద్యార్థులు శ్రమించాలి

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేస్తున్న కె.రామకృష్ణారెడ్డి తదితరులు

మణికొండ, జూన్ 28: లక్ష్య సాధన కోసం విద్యార్థులు నిరంతరం శ్రమిస్తూ చదవాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఓపెన్ టెక్ట్స్ కంపెనీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్ సంగీతతో కలిసి కె.రామకృష్ణారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకున్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. నిరుపేద విద్యార్థులకు పేదరికం చదువుకు అడ్డు కాకూడదన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ టెక్ట్స్ కంపెనీ మేనేజర్ సంగీతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగ్యనాయక్, నాయకులు గంగాధర్, ఏర్పుల కుమార్, యూత్ ఫర్ సేవ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు విషమిచ్చి.. తల్లి ఆత్మహత్య!

శంషాబాద్ రూరల్, జూన్ 28: అనుమానాస్పదస్థితిలో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన ఓ కుటుంబం కొంతకాలంగా శంషాబాద్ పట్టణంలోని ఆర్బీనగర్‌కాలనీలో నివాసముంటున్నారు. భర్త కొరియర్ కంపెనీలో పని చేస్తున్నాడు. రాత్రి డ్యూటికి వెళ్లి తిరిగి ఉదయం వచ్చి చూసేసరికి భార్య ప్రియాంక (26) ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందింది. ఇద్దరు పిల్లలు అద్విక్ (2) ఆరాధ్య (7 నెలల పాప) ఇద్దరికి విషమిచ్చి ప్రియాంక ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతి చెందిన ప్రియాంకను పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించిన్నట్లు తెలిపారు. ఇద్దరు పిల్లలను నగరంలోని నీలోఫర్ దవాఖానకు తరలించిన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పబ్బుల్లో డ్రగ్స్, గంజాయి స్వాధీనం

జూబ్లీహిల్స్, జూన్ 28: పబ్బుల్లో రిమిక్స్ డీజే డిస్కోజాకీ నిర్వహించే వ్యక్తులు డ్రగ్స్ అమ్మకాలు చేపడుతున్నారన్న సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈఎస్ నవీన్‌కుమార్ శుక్రవారం బంజారాహిల్స్‌లో దాడులు నిర్వహించారు. డీజే నిర్వాహకుడు అఖిల్ వద్ద 2.65 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. విచారణలో భాగంగా ఇబ్రహీంపట్నంలోని సన్నీ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ తెచ్చాడన్న సమాచారంతో ఇబ్రహీంపట్నంలోని సన్నీ ఇంట్లో తనిఖీలు చేశారు. కాగా పోలీసులకు 12.48 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ లభించాయి. 1 గ్రాము ఎండీఎంఏ డ్రగ్‌ను రూ.5 వేలకు అమ్ముతున్నట్లు విచారణలో వెల్లడైంది. అయితే డ్రగ్స్‌తో పాటు 326 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అభినందించారు.

పీవీ నరసింహారావు సేవలు మరువలేనివి

కళాశాల ఆవరణలో పీవీకి నివాళులర్పిస్తున్న అసోసియేట్ డీన్ ఉదయ్‌కుమార్ తదితరులు

వ్యవసాయయూనివర్సిటీ, జూన్ 28: మాజీ ప్రధాని, బహుభాషా కోవిధుడు పీవీ నరసింహారావు సేవలు మరువలేనివని రాజేంద్రనగర్ పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.జ్ఞానప్రకాశ్ అన్నారు. పీవీ జయంతిని పురస్కరించుకుని పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త అని గుర్తుచేశారు. ఆయన పేరున వెలిసిన వర్సిటీలో తామంతా పనిచేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ రఘునందన్, డైరెక్టర్ ఏకాంబరం, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపాల్, డాక్టర్ చిన్నిప్రీధమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో..

పీవీ జయంతి సందర్భంగా పశువైద్య కళాశాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ ఆధ్వర్యంలో పీవీ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోషియేట్ డీన్ డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ వినోద్ కుమార్, రంగయ్య, డాక్టర్ మాధురి, డాక్టర్ కేసీఎస్‌రెడ్డి నాన్ టీచింగ్ అధ్యక్షుడు ఎండీ శర్ఫొద్దీన్, సుదర్శన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

వర్సిటీలో పీవీకి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ జ్ఞానప్రకాశ్ తదితరులు

PUBLIC NOTICE

General public are hereby informed that our client Veera Machineni Venkata Ramana, S/o. Late B. Venkat Rao is the owner of the properties mentioned below: One, Smt. Palli Jayashree, W/o. Late V. Radhakrishna (D/o. P.Narasimhulu), as was badly treated by her husband by assaulting her brutally causing burns on her hands etc., unable to meet the torture as our client's Father Venkat Rao and her Father Narasimhulu knew each other, having worked together, she came to live with our client's Father in the year 1986 leaving her Son and Daughter. Since then, she has been living mostly with our client's Father. Taking pity on her, on humanitarian grounds, he provided a job in the School being run by him at Chikadpally. She was appointed as a LKG Teacher in 1986. During 1986-87 as she had an ulcer and vomited blood, she was taken care by our client's Father and she was hospitalised as there was nobody to take care of her. On her request, she was allowed to complete her B.Ed., and M.Ed., through Annamalai Correspondence Course at the expense of our client's Father. She was appointed as Head Mistress in the year 2000, because of such acquaintance, certain properties were also purchased in her Name by our client, for which the entire consideration was paid by our client only through cheques issued by him to the vendor as she had no capacity to purchase any such land and even the constructions were made by our client only. Although her Son never visited after she left the company of her Husband, having gone Abroad to USA and returned, his Marriage was also performed by our client. Inspite of all the above facts which are well within the knowledge of the said Son and Daughter of the said Smt. Jayashree who never bothered to take care of her, having temporarily come down to Hyderabad, are understood to be prevailing upon and forcing her to alienate the lands/properties standing in her name to third parties without any right or title. It is also brought to our notice that the said Jayashree suffered from Alzheimers & Parkinsons and continues to suffer from Mental Dementia and is not in a sound mind. Although, she does not have any intention to cheat the persons who took care of her and made her to survive, her Children are forcing her to alienate the properties. In the light of above position, the general public are hereby cautioned not to purchase any of the properties mentioned below although the deeds are in the Name of her. Inspite of this Notice, if they purchase any of the properties they will be doing so in their own risk and they will not be deemed to be the bonafide purchasers and such transactions are liable to be null and void.

The details of the properties are as under:

1. All that the Plot of land bearing No. 197/part (Southern Part) in part of Sy.No. 160 & 161/1, admeasuring 220 Sq.yards or 183.92 Sq. mtrs., situated at Golden Heights Colony, Budvel Village, Rajendra Nagar Municipality, RR District and Bounded by: North: Plot No. 197/Part (Northern part), South: Plot No. 196, East: 50 Ft. wide Road, West: Plot No. 190.
2. Plot of land bearing No. 233, admeasuring 426.67 Sq.yards, out of the total extent of 2 acres 0 guntas in part of Survey Number 45, situated at Golden Heights Colony, Upperpally Village, Rajendranagar Municipality, Rangareddy District, Bounded by North: Neighbours land, South: Plot No. 234, East: Plot No. 240, West: 40 Ft. wide Road.
3. All that the part and parcel of the Plot of land bearing No. 234, admeasuring 515.55 Sq.yards, out of the total extent of 2 Acres 00 guntas in Sy.No. 45, situated at Golden Heights Colony, Upperpally Village, Rajendranagar Municipality, Rangareddy District. Bounded by: North: Plot No. 233, South: Plot No. 235, East: Plot No. 239, West: 40 Feet Road.
4. All that the open Plot bearing No. 44, admeasuirng 611 Sq.yards in Survey No. 114/part, situated at Thondapally Village, Grampanchayat Shamshabad Mandal, Rangareddy District, Bounded by: North: Plot No. 43, South: Plot No. 47, East: 40 Feet wide Road, West: Plot No. 41 & 49.

Sd/- M/s. MAHADEV ASSOCIATES, Advocates
15-93, Kodandaramnagar, Dilsukhnagar,
Hyderabad-500 060, **Cell: 9700380730.**

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్, జూన్ 28: నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వివిధ సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న 17 అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన పోస్టు గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఇంగ్లిష్-1, సంస్కృతం-1, అరబిక్-1, స్టాటిస్టిక్స్-1, మ్యాథ్స్-1, అప్లైడ్ న్యూట్రిషన్-1, పొలిటికల్‌సైన్స్-1, హిస్టరీ-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, ఎకనామిక్స్-1, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్-3, కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్, కంప్యూటర్ సైన్స్-4 ఖాళీలు ఉన్నాయి. పీజీ, నెట్, సెట్, నీట్, పీహెచ్‌డీ వంటి అదనపు విద్యార్హతలు ఉన్నవారు అర్హులని తెలిపారు. బోధనా అనుభవం ఉన్నవారికి తగు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 3న సాయంత్రం 5గంటలలోపు తమ బయోడేటాను నారాయణగూడలోని కాలేజీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. జూలై 10న ఉదయం 10 గంటలకు ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

షూటింగ్‌లో బంగారు ఆభరణాలు చోరీ

వెంగళరావునగర్, జూన్ 28: టీవీ సీరియల్ షూటింగ్ చిత్రీకరిస్తున్న వేళ బాలనటి తల్లి పర్సులోని 28 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన పై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సిద్ధార్థనగర్‌లో ఉండే శిరీష తన కుమార్తె శ్రావ్యతో కలిసి ఈ నెల 22న మారుతీ గార్డెన్స్‌లో జరిగే మాటీవీ సీరియల్ ఇంటింటి రామాయణం షూటింగ్‌కు వెళ్లింది. ఆ సమయంలో పర్సులో తన 20 గ్రాముల బంగారు గొలుసు, కుమార్తె శ్రావ్యకు చెందిన 8 గ్రాముల బంగారు చైన్‌ను దాచుకున్నారు. ఈ నెల 26న రాత్రి 2 గంటల సమయానికి ఇంటికెళ్లారు. ఆ తర్వాత పర్సు తెరిచి చూస్తే బంగారు ఆభరణాలు కనిపించకపోయేసరికి బాధితురాలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రహ్మత్‌నగర్‌లో ట్రాఫిక్ జంక్షన్ ఏర్పాటు చేయండి

జూబ్లీహిల్స్, జూన్ 28: రహ్మత్‌నగర్ డివిజన్‌లో ట్రాఫిక్ జంక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోలని రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కోరారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని శుక్రవారం కలిసి డివిజన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. రహ్మత్‌నగర్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ట్రాఫిక్ జంక్షన్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పనులు చేపడతామని వెల్లడించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్

శంషాబాద్ రూరల్, జూన్ 28: శంషాబాద్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన సిద్ధేశ్వర ఆలయానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ కోరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గోపాల్ మాట్లాడుతూ సిద్ధేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వచ్చే నెలలో ఉంటాయన్నారు. అంతలోపే మరమ్మతులు చేయించాలని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మతో కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో పనులు చేయించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వివరించారు.

కేజీబీవీ వర్కర్స్ తొలగింపు దారుణం

ఖైరతాబాద్, జూన్ 28: రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను వయోపరిమితి పేరుతో తొలగించడం దారుణమని ఐఎఫ్‌టీయూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగయ్య, వై.గీత అన్నారు. లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్స్‌ను వృద్ధాప్యం పేరుతో తొలగించడం సరికాదన్నారు. ఉద్యోగ విరమణ పొందే ప్రతి మహిళకు రూ.25లక్షలు, రూ.6వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమగ్ర శిక్షా అభియాన్ జాయింట్ డైరెక్టర్ రాజీవ్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కళావతి, గంగమ్మ, వందన, శకుంతల, పార్వతి, కమల, రాజమ్మ, చంద్రకళ, పూల భాయ్, మల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

దత్తానగర్‌లో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ మహాలక్ష్మి

హిమాయత్‌నగర్, జూన్ 28: వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అవస్థలు పడకుండా తగిన చర్యలు చేపట్టాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జనార్దన్ బాడ, దత్తానగర్‌లో శుక్రవారం పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగునీటి, వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరం ఉన్న చోట మరమ్మతులు చేయాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ ప్రేరాజ్, కాంగ్రెస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దు

జూబ్లీహిల్స్, జూన్ 28: నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ పిల్లలను తరలించే ఆటోలపై చర్యలు తీసుకుంటామని బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సాయిప్రకాశ్ అన్నారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు స్కూల్ ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించుకోవద్దన్నారు. సందర్భంగా ఆటో డ్రైవర్ల వద్ద డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్, ఇన్సూరెన్స్ పత్రాలు పై తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మియామీ గల్లీ కేఫ్‌లో హుక్కా కేంద్రం

ఖైరతాబాద్, జూన్ 28: పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా కేంద్రంపై వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుదీంద్ర వివరాల ప్రకారం... టోలిచౌకి బృందావన్‌కాలనీకి చెందిన మహ్మద్ అబ్దుల్ లతీఫ్‌ఖాన్ (25) పంజాగుట్టలో మియామీ గల్లీ కేఫ్‌ను, అందులోనే పార్శిగుట్టకు చెందిన మద్దె శ్యాంసుందర్ హుక్కా పార్లర్‌ను నిర్వహిస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న హుక్కా కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ జంగయ్య నేతృత్వంలో పోలీసు బృందం దాడి చేసింది. హుక్కా కేంద్రం యజమానులతో పాటు మేనేజర్ మహ్మద్ అశ్వక్ (35), చెఫ్ మహ్మద్ అస్లం (34), ఎంఎస్‌మక్తాకు చెందిన సర్వెంట్లు నందకిశోర్‌దాన్ (23), మల్యాకుమార్ దాన్ (25), దీపక్ సాహు (20), మెహిదీపట్నంకు చెందిన అల్తాఫ్ రేజా (25), సర్వింగ్ గర్ల్‌గా పనిచేస్తున్న రాణి కోస్ల (22)పై కేసు నమోదు చేశారు. వారి నుంచి హుక్కా ఫ్లేవర్ బాక్సులు 28, హుక్కా పాట్స్ 48, ఎలక్ట్రిక్ హీటర్ 36, హుక్కా ఫిల్టర్లు 200, రెండు కోల్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

జూబ్లీహిల్స్, జూన్ 28: రోడ్లపై చెత్తవేసే వారికి జరిమానా తప్పదని యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ హెచ్చరించారు. సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్, యూసీడీ విభాగాల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు. గార్బేజ్ వనరబుల్ పాయింట్లు పూర్తిగా తొలగించేందుకు నేటి నుంచి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. జీవీపీల వద్ద నిఘా పెట్టి జరిమానా విధించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా నిరోధించేందుకు పొదుపు సంఘాల మహిళలు, శానిటేషన్ సిబ్బందితో అవగాహన చేపట్టాలన్నారు. వారంలో వంద శాతం జీవీపీలు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఆర్పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

శ్మశానవాటికల అభివృద్ధికి కృషిచేయండి

సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కిస్మత్‌పూర్ గ్రాస్తులు

బండ్లగూడ, జూన్ 28: హిమయాత్‌సాగర్ గ్రామంలోని శ్మశానవాటికకు రోడ్డును ఏర్పాటు చేయాలని కమిషనర్ శరత్‌చంద్రకు కార్పొరేటర్లు ముద్దం రాము, అస్లాబిన్ అబ్దుల్లా శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమయాత్‌సాగర్ గ్రామంలో సర్వే నంబర్ 7లో శ్మశానవాటిక ఉందన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే శవాన్ని అక్కడికి తీసువెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇతరుల పట్టా పొలం నుంచి తీసుకువెళ్లాంటే వారితో అనేక ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో రోడ్డు వేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకొని త్వరిత గతిన రోడ్డు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

బండ్లగూడ: గండిపేట మండలం కిస్మత్‌పూర్ గ్రామంలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి గ్రామ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న శ్మశానవాటిక స్థలం బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని తద్వారా మృతదేహాలను పూడ్చనివ్వడం లేదని వాపోయారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు గ్రామస్తులు పవన్, సాయి వివరించారు.

అక్రమ నిర్మాణాలపై అధికారులు స్పందించాలి

బండ్లగూడ, జూన్ 28: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని కార్